RNI NO:APTEL/2018/76747

# నవతరం


తెలుగు దిన పత్రిక

NAVATARAM TELUGU DAILY

ఎడిటర్ : శిరిగిరి వరదరాజు

పబ్లిషింగ్ : రాజమహేంద్రవరం | సంపుటి : 11 | సంచిక : 356 | AP/TEL/2018/76747 | గురువారం 05 - 02 - 2026 | పేజీలు : 04 | వెల : 01 రూ..

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor



నిత్య శ్రామిక కృషివలుడు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం



## పొగాకు ముడి ఉత్పత్తులపై

# పన్ను సున్నా

కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించిన ఏపీ!

- అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై సున్నా శాతం సుంకం
- బ్రాండెడ్ ఉత్పత్తులకు 18 శాతం ఎక్సైజ్ డ్యూటీ
- ఫిబ్రవరి 1వ తేదీ నుంచే అమల్లోకి కొత్త రూల్స్
- రైతులకు మేలు జరుగుతుందన్న సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్, నవతరం

ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు రైతులు, చిరు వ్యాపారుల దశాబ్దాల కల నెరవేరింది. ఎలాంటి బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నాకు తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఈ నిర్ణయం వల్ల పొగాకు వాణిజ్యంలో పారదర్శకత పెరగడమే కాకుండా, సామాన్య రైతులకు మెరుగైన ధర లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో బ్రాండ్ లేని ముడి పొగాకు విక్రయాలపై సరైన నిబంధనలు లేకపోవడంతో అధికారులు, రైతుల మధ్య తరచూ వివాదాలు తలెత్తేవి. పన్ను ఎగవేత ఆరోపణలతో రైతులు ఇబ్బందులు పడేవారు. తాజా గెజిట్ (నూ కోడ్ 2401) ద్వారా కేంద్రం క్లారిటీ ఇచ్చింది. రైతులు సంచుల్లో విక్రయించే ముడి పొగాకు,

మిగతాది 2 లో...

# నువ్వేలా జాతిపిత

## "భార్యాభర్తలు మాట్లాడుకుంటే దొంగచాటుగా విన్న సన్నాసివి



తెలంగాణ, నవతరం

"భార్యాభర్తలు మాట్లాడుకుంటే దొంగచాటుగా విన్న సన్నాసివి, నువ్వేలా జాతిపిత అవుతావు?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం జరిగిన 'ప్రజా పాలన ప్రగతిబాట' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. కొంతమంది 'జాతిపిత'ను

మిగతాది 2 లో...

- పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపాటు
- మొగుడు పెళ్లాం మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆగ్రహం...
- బీఆర్ఎస్ నాయకులు దోపిడీదారులు అంటూ విమర్శలు....

## మేడారం జాతరలో బాలికపై అత్యాచారం

- మేడారం జాతరలో బాలికపై లైంగిక దాడి ఆరోపణలు
- విషయాన్ని సుమోటోగా స్వీకరించిన జాతీయ మహిళా కమిషన్
- విచారణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- ఫిబ్రవరి 5 నుంచి కమిటీ దర్యాప్తు ప్రారంభం
- జాతర ప్రశాంతంగా ముగిసిందని అధికారులు ప్రకటించిన వేళ ఈ ఆరోపణలు




తెలంగాణ, నవతరం

తెలంగాణలోని మేడారంలో ఇటీవల ముగిసిన సమ్మక్క-సారలమ్మ జాతరలో 13 ఏళ్ల బాలికపై లైంగిక దాడి జరిగిందన్న ఆరోపణలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఘటనపై మీడియా, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను సుమోటోగా స్వీకరించినట్లు

## న్యాయం ఏడుస్తోంది

- ఈసీపై సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్
- తన పిటిషన్ పై తానే వాదనలు వినిపించిన మమత
- ఈసీపై తీవ్ర విమర్శలు గుప్పించిన మమత

జాతీయం, నవతరం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం (ఈసీఐ)పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) వోటర్ లిస్ట్‌పై సవాలు చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ సూర్యకాంత్ ముందు వాదనలు జరిగాయి. "న్యాయం తలుపుల వెనక ఏడుస్తోంది" అంటూ మమత గట్టిగా అరిచారు. తాను మాట్లాడేందు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని కోరగా సీజేఐ అంగీకరించారు. 15 నిమిషాల పాటు మాట్లాడే అవకాశం ఇచ్చారు. మమత తన వాదన మొదలు పెడుతూనే ఈసీఐపై మాటల దాడి చేశారు. ఆరు సార్లు లేఖలు రాశాను కానీ ఒక్క స్పందన రాలేదని, ఎక్కడా

మిగతాది 2 లో...



## అవగాహన లేని వారు క్రికెట్ సంఘాలలో సభ్యులా?

- బ్యాట్ ఎలా పట్టుకోవాలో తెలియని వారిని సంఘాల్లోకి ఎలా తీసుకుంటారన్న సుప్రీంకోర్టు
- క్రికెటర్ల వల్లే క్రికెట్ సంఘాలు ఉన్నాయి తప్ప నిర్వాహకుల వల్ల కాదన్న వ్యాఖ్య
- అసోసియేషన్ సభ్యత్వాన్ని విస్తరించాలనుకుంటే మాజీ క్రికెటర్లకు సభ్యత్వాలు కేటాయించి ఉండాల్సిందన్న సీజేఐ



మిగతాది 2 లో...

జాతీయం, నవతరం : క్రీడల్లో అనుభవం లేని వ్యక్తులు సంబంధిత క్రీడా సంఘాలను నిర్వహించడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బ్యాట్ ఎలా పట్టుకోవాలో

## రెండున్నర గంటలపాటు సమావేశం

ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ వైసీపీ కుట్రలు, కూటమి సమన్వయంపై ప్రధానంగా చర్చ రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు క్షేత్రస్థాయిలో ఉమ్మడి కార్యాచరణకు నిర్ణయం



మిగతాది 2 లో...

ఆంధ్రప్రదేశ్, నవతరం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా, వైసీపీ

## కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం

మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్
రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం
మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని కూటమికి ఘాటు హెచ్చరిక
టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన అంబటి ఇంటిని, వాహనాలను పరిశీలన
తిరుమల నెయ్యి వివాదంపై స్పందిస్తూ చంద్రబాబుపై విమర్శలు

ఆంధ్రప్రదేశ్, నవతరం

గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందని, జంగిల్ రాజ్ నడుస్తోందని జగన్ తీవ్రంగా విమర్శించారు. దాడులు చేసిన వారిని వదిలేసి,



మిగతాది 2 లో...

## మేడారం జాతరలో బాలికపై అత్యాచారం

కమిషన్ తెలిపింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఐదుగురు యువకులు ఈ గ్యాంగ్ రేప్‌కు పాల్పడినట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయని వెల్లడించింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్, విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి మహిళా కమిషన్ సభ్యురాలు డెలినా ఖోంగ్‌దుప్ అధ్యక్షత వహిస్తారు. సీనియర్ కోఆర్డినేటర్ కంచన్ ఖట్టర్ సభ్యురాలిగా ఉంటారు. ఫిబ్రవరి 5 నుంచి ఈ కమిటీ విచారణ ప్రక్రియను ప్రారంభిస్తుంది. అవసరమైతే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (ణూూా) నుంచి ఒక న్యాయవాది సహాయం కూడా తీసుకుంటారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, స్థానిక అధికారుల చర్యలు, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తుంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన ఈ కార్యక్రమం జనవరి 28 నుంచి 31 వరకు జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరయ్యారు. జాతర ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని తెలంగాణ అధికారులు అప్పట్లో ప్రకటించడం గమనార్హం. మహిళలు, బాలికల భద్రతకు కట్టుబడి ఉన్నామని, కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మహిళా కమిషన్ స్పష్టం చేసింది.

## న్యాయం ఏడుస్తోంది

న్యాయం దొరకడం లేదని ఆరోపించారు. భాషా సమస్యలు, స్పెల్లింగ్ మిస్‌మ్యాచ్‌ల వల్ల మాత్రమే వోటర్లను తొలగించకూడదని వాదించారు. వివాహం తర్వాత ఇంటి పేరు మారిన మహిళల పేర్లను తొలగించారని తెలిపారు. ఆధార్‌ను ఆమోదించకపోవడం కోర్టు ఆదేశాల ఉల్లంఘన అని... ఇతర రాష్ట్రాల్లో డొమిసైల్, కుల సర్టిఫికెట్లు అంగీకరిస్తుంటే బెంగాల్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు 3 నెలల్లో ఎందుకు ఇంత హడావుడి? నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ఉంటే ఎందుకు బెంగాల్‌ను మాత్రమే ఎంచుకున్నారు? అని ప్రశ్నించారు. బూత్ లెవల్ ఆఫీసర్ల మరణాలకు ూ×=తో సంబంధం ఉందని, హార్వెస్టింగ్ సీజన్‌లో 100 మందికి పైగా మరణాలు, హాస్పిటలైజేషన్లు జరిగాయని, అసోంలో ఎందుకు ఇలాంటివి లేవని విమర్శించారు. బెంగాల్‌ను "బుల్డోజ్" చేస్తున్నారని, ప్రజల హక్కులను కాపాడాలని ధర్మాసనాన్ని కోరుతున్నానని అన్నారు. జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, వీఎం పంచోలి బెంచ్ మమతా పిటిషన్ జెన్యూన్ అని అంగీకరించింది. ూ×= నోటీసులు పంపేటప్పుడు అధికారులు కాస్త సెన్సిబుల్‌గా ఉండాలని ఈసీకి సూచించింది. అమర్త్యా సేన్, జాయ్ గోస్వామి, టీఎంసీ ఎంపీ దీపక్ అధికారి వంటి ప్రముఖులకు నోటీసులు పంపడం గురించి ఆందోళన వ్యక్తం చేసింది. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు, మమత కోల్ కతాలోని జోగేశ్ చంద్ర చౌదరి కాలేజీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టులో సొంతంగా వాదనలు వినిపించడం ఇదే తొలిసారి.

## పొగాకు ముడి ఉత్పత్తులపై పన్ను సున్నా

ప్యాకింగ్ లేని రీటైల్ విక్రయాలపై ఎలాంటి పన్ను ఉండదు. కంపెనీ బ్రాండ్ పేరుతో ప్యాక్ చేసిన పొగాకు, చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో అమ్మే ఉత్పత్తులపై మాత్రం 18 శాతం ఎక్సైజ్ సుంకం కొనసాగుతుంది. ముడి పొగాకు పేరుతో బ్రాండెడ్ ఉత్పత్తులను అక్రమంగా విక్రయించి పన్ను ఎగ్గొట్టే వారికి ఈ కొత్త మార్గదర్శకాలు అడ్డుకట్ట వేయనున్నాయి. ఈ నోటిఫికేషన్‌ను దేశవ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డును ఏపీ ప్రభుత్వం కోరింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచే ఈ మార్పులు అమల్లోకి వచ్చాయి. ముడి పొగాకు సరఫరా వ్యవస్థలో అడ్డంకులు తొలగిపోవడంతో ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. దీనివల్ల ముఖ్యంగా ప్రకాశం, గుంటూరు, గోదావరి జిల్లాల్లోని లక్షలాది మంది పొగాకు రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఈ నిర్ణయం వల్ల మార్కెట్ యార్డుల్లో పొగాకు కొనుగోళ్లు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది. వ్యాపారులు పన్ను భయం లేకుండా నేరుగా రైతుల నుంచి సరుకు కొనుగోలు చేయవచ్చు.

## అవగాహన లేని వారు క్రికెట్ సంఘాలలో సభ్యులా?

కూడా తెలియని వారు క్రికెట్ సంఘాలకు నాయకత్వం వహించడాన్ని తప్పుబట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. మాజీ ఆటగాళ్లే ఇలాంటి సంస్థలకు నేతృత్వం వహించాలని పేర్కొంది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) ఎన్నికలపై బాంబే హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ ఏడాది జనవరి 6న ఎంసీఏ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఎన్నికల ముందు దాదాపు 401 మందిని కొత్తగా సభ్యులుగా చేర్చడం ద్వారా ఓటర్ల జాబితాను తారుమారు చేస్తున్నారని ఆరోపిస్తూ మాజీ క్రికెటర్, బీజేపీ నేత కేదార్ జాదవ్ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా చేర్చిన సభ్యుల్లో చాలామంది ఎన్‌సీపీ - ఎస్‌పీ ఎమ్మెల్యే రోహిత్ పవార్‌కు సమీప బంధువులు, వ్యాపార భాగస్వాములేనని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో బాంబే హైకోర్టు ఎంసీఏ ఎన్నికలపై స్టే విధించింది. దీనిని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. రికార్డులను పరిశీలించిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 1986 నుంచి 2023 వరకు ఎంసీఏలో కేవలం 164 మంది సభ్యులు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత ఒక్కసారిగా సభ్యుల సంఖ్య భారీగా పెరగడంపై 2023 తర్వాత ఏదైనా బంపర్ డ్రా తీశారా? అంటూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పిటిషనర్లను ప్రశ్నించారు. అసోసియేషన్ తన సభ్యత్వాన్ని విస్తరించాలనుకుంటే, ఆ స్థానాలను మాజీ అంతర్జాతీయ క్రికెటర్లకు కేటాయించి ఉండాల్సిందని వ్యాఖ్యానించారు. మన దేశంలో అద్భుతమైన క్రికెటర్లు ఉన్నారని, మాజీ ఆటగాళ్లు సభ్యులుగా ఉండటం మంచిదని అభిప్రాయపడ్డారు. ఆట గురించి ఏమాత్రం అవగాహన లేని వారు, కనీసం బ్యాట్ ఎలా పట్టుకోవాలో కూడా తెలియని వారిని సంఘాల్లోకి తీసుకుంటున్నారని ఆక్షేపించారు. క్రికెటర్ల వల్లే క్రికెట్ సంఘాలు ఉన్నాయి తప్ప నిర్వాహకుల వల్ల కాదని సీజేఐ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఈ పిటిషన్లను ఉపసంహరించుకునేందుకు ధర్మాసనం అనుమతినిస్తూ ఈ అంశంపై తిరిగి బాంబే హైకోర్టునే ఆశ్రయించాలని పిటిషనర్లకు సూచించింది.

## మియాపూర్‌లో రామప్రభు అద్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం



**మియాపూర్ నవతరం ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ కాలనీల ప్రజారోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమంను ఆర్ బి ఆర్ అపార్ట్ మెంట్స్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి పి షుగర్, ఈసీజీ, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ మరియు స్థానిక ప్రజా నాయకుడు అట్టేపల్లి రామప్రభు స్వయంగా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఒమేగా హాస్పిటల్స్ డాక్టర్ వెంకటేశ్వర కుమార్,డాక్టర్ గౌతమ్, డాక్టర్ హరీష్, హాస్పిటల్ సిబ్బంది మరియు డశీజా క్యాన్సర్ సెంటర్ నుండి వచ్చిన ప్రముఖ వైద్యులు భాస్కర్ క్యాన్సర్ నివారణ పద్ధతులు , అధునాతన చికిత్సల గురించి ప్రజలకు వివరించారు. మియాపూర్‌లోని ప్రతీ పౌరునికి నాణ్యమైన వైద్య సమాచారం ఇలాంటి మెడికల్ క్యాంపుల ద్వారా అందాలనేదే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు టీమ్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమం ను విజయవంతం చేశారు. ముమ్మందు వివిధ హాస్పిటల్స్ కీ చెందిన వైద్యుల సౌజన్యంతో మరిన్నీ హెల్త్ క్యాంపు కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

# నువ్వేలా జాతిపిత

విచారిస్తారా అని అడుగుతున్నారని, అసలు "ఎవరికిరా నువ్వు జాతిపిత? నీ జాతికి నువ్వు పిత కావొచ్చు.. మాకు కాదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ మొత్తం కనుమరుగైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అవుతుంది. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతాడు. లులి, సన్నాసి, దొంగ అయిన నువ్వెలా జాతిపిత అవుతావు?" అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడుతూ.. "అన్నం తినేవాళ్లు ఎవరైనా భార్యాభర్తలు మాట్లాడుకుంటే వింటారా? సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముఖాలకు ముసుగులు తొడిగి పోలీసులు విచారణకు తీసుకురావాల్సింది" అని వ్యాఖ్యానించారు. తాము జాతిపిత అయితే కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్, కేటీఆర్ జన్‌వాడ ఫామ్‌హౌస్, హరీశ్‌రావు మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లతో పాటు వేల కోట్ల ఆస్తులను తెలంగాణ ప్రజలకు రాసిస్తారా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కనీసం చిన్న పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

**స్థానిక నేతపై విమర్శలు, అభివృద్ధి పనులకు శ్రీకారం** సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో రూ.200 కోట్లతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావును 'నమ్మకద్రోహి', 'నక్క జిత్తుల వ్యక్తి' అని అభివర్ణించారు. "జానారెడ్డి చెప్పులు, నీళ్లసీసాలు మోసిన భాస్కర్‌రావు, ఎమ్మెల్యేగా గెలిచాక ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పాదాల దగ్గర పెట్టాడు. అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటేస్తారా? గంగిరెద్దుల్లా ఓట్లు అడగడానికి వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయి** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. మేము లక్షలాది కార్డులిచ్చి సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా, రూ.500 బోనస్‌తో పాటు రుణమాఫీ చేశాం. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం" అని ప్రభుత్వ విజయాలను వివరించారు. ఓటు వేసే ముందు ఈ పథకాలన్నింటినీ గుర్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ శాఖ తన వద్దే ఉందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాలను అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం

బాధితులపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు గుంటూరు పర్యటనలో భాగంగా, ఇటీవల దాడికి గురైన అంబటి నివాసానికి వెళ్లిన జగన్, ధ్వంసమైన ఇంటిని, వాహనాలను పరిశీలించారు. గుడి నుంచి వస్తున్న అంబటిపై టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేశారని, పోలీసుల సమక్షంలోనే కార్లను పగలగొట్టారని ఆరోపించారు. బాధితుడైన అంబటిని అరెస్ట్ చేసి, దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "ఇలాంటి దాడులతో వైసీపీ నాయకులను భయపెట్టగలమనుకుంటే మీ అంత మూర్ఖుడు లేడు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు. మూడేళ్లలో మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం" అంటూ చంద్రబాబు ప్రభుత్వానికి ఘాటు వార్నింగ్ ఇచ్చారు. చేసిన తప్పులకు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లెక్కలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం తిరుమల నెయ్యి వివాదంపై కూడా జగన్ స్పందించారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని ల్యాబ్ నివేదికలు స్పష్టం చేశాయని, కేవలం తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చంద్రబాబు కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# రెండున్నర గంటలపాటు సమావేశం

అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలని, ఇందుకోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి ఉమ్మడి మీడియా సమావేశాలు నిర్వహించాలని పవన్ సూచించినట్లు సమాచారం. రాబోయే 15 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగేలా పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలనే దిశగా కూడా వీరి మధ్య చర్చలు సాగినట్లు తెలుస్తో ంది. నిన్న కేబినెట్ భేటీకి ముందు చంద్రబాబు, పవన్ క్లుప్తంగా మాట్లాడుకున్నప్పటికీ, అన్ని అంశాలపై విపులంగా చర్చించేందుకు ఈరోజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమము

**శేరిలింగంపల్లి నవతరం ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలో గల ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ 4వ బ్లాకునందు మహిళలకు క్యాన్సర్ వ్యాధిపై (వ్యాధి లక్షణాలు, రావడానికి గల కారణాలు, నివారణ చర్యలు) మొదలగు విషయములపై అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిటిజన్ హాస్పిటల్ , అమెరికన్ ఆంకాలజీ ఇన్సిట్యూటుకు చెందిన రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మల్లిక్ సింగరాజు విచ్చేసి ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈరోజు డబ్ల్యు హెచ్ వో వారు , వరల్డ్ క్యాన్సర్ ఫెడరేషన్ ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు అని అన్నారు. మన శరీరంలోని కణాలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడమే క్యాన్సర్ వ్యాధి అని అన్నారు. "ఇది నెమ్మదిగా మొదలై లక్షణాలు కనిపించే సమయానికి తీవ్రమవుతుంది. అందుకే అవగాహన చాలా అవసరం. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి బారిన పడి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఆర్థిక నష్టం కూడా జరుగుతూవుంది. ఈ వ్యాధి కేవలం ఒకరి జీవితానికే కాదు, ఒక కుటుంబానికే కాదు, మొత్తం సమాజాన్నే ప్రభావితం చేస్తున్న వ్యాధి. క్యాన్సర్ ను ముందస్తుగానే గుర్తిస్తే పూర్తిగా నయమయ్యే వ్యాధి. క్యాన్సరులో సుమారు 144 రకాలు ఉన్నాయి. తల వెంట్రుక దగ్గరనుండి కాలి గోరు వరకు ఏ భాగానికైనా ఈ వ్యాధి రావచ్చు.



మగవారిలో ఓరల్ క్యాన్సర్, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, కొలొరెక్టివ్, కడుపు, లివర్ మొదలగు భాగాలలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. అలాగే మహిళలు బ్రస్ట్ క్యాన్సర్(మొమొగ్రఫి), గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (పాప్సిమియర్), ఊపిరితిత్తులు, థైరాయిడ్ మరియు కొలొరెక్టివ్ క్యాన్సర్ వ్యాధుల బారిన ఎక్కువగా పడుతున్నారు అని అన్నారు.

ఈ వ్యాధి లక్షణాలు:

1. కారణం లేకుండా బరువు తగ్గడం.
2. గాయాలు ఎక్కువ రోజులుగా మానకపోవడం.
3. శరీరంలో గడ్డలు, కణితులు ఏర్పడటం .
4. నిరంతరం దగ్గు మరియు గొంతు నొప్పి.
5. మల, మూత్ర విసర్జనలో మార్పులు రావడం.
6. అసాధారణ రక్తస్రావము మొదలగునవి.

వ్యాధి రావడానికి గల ప్రధాన కారణాలు:

1. పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం (ధూమపానం, తంబాకు, గుట్కాలు).
2. అధికంగా మద్యం సేవించడం.
3. పిజ్జాలు, బర్గర్లు వంటి జంక్ ఫుడ్ తినడం.
4. శారీరక అధిక బరువు .
5. కనీస శారీరక శ్రమ వంటి వ్యాయామం లేకపోవడం.
6. మహిళలు చంటి పిల్లలకు చనుబాలు యివ్వకపోవడం .
7. కాలుష్యం, గాలి, నీరు మరియు రసాయనాల వలన తమకు తెలియకుండానే ఈ వ్యాధి బారిన పడటం.
8. పూర్వీకులలో ఈ వ్యాధి బారిన పడినవారు ఉన్నట్లయితే వంశపారంపర్యంగా రావడం.
9. అధిక తాపమున్న సూర్యకిరణాల వలన.
10. కొన్ని వైరస్ ల ఇన్ఫెక్షన్ల వలన కూడా ఈ వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు" అని అన్నారు.

నివారణ చర్యలు:

1. ధూమపానం, మద్యపానము, పొగాకు ఉత్పత్తులను ఉపయోగించడం పూర్తిగా మానివేయాలి.
2. తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి వాటిని ఎక్కువగా తీసుకోవాలి .
3. పీచు పదార్థం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం.
4. కోడిగుడ్లు, చికెన్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు వినియోగించడం.
5. రెడ్ మటన్ ను మానివేయడం.
6. ప్రతిరోజు నడక, వ్యాయామం, యోగా, మెడిటేషన్ వంటి వాటిని చేయడం.
7. శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం.
8. అవసరమైన టీకాలు వేయించుకోవడం.
9. తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం .
10. 40 సంవత్సరముల వయసు దాటిన స్త్రీ, పురుషులు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి" అని అన్నారు.

" క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ధైర్యం చెప్పి వారిలో ఆత్మస్థైర్యం నింపాలి. మొదటిదశలోనే వ్యాధి గుర్తింపబడి, చికిత్స చేయించుకొని ఆరోగ్యంగా జీవిస్తున్నవారు వేలసంఖ్యలో ఉన్నారు. ఈ వ్యాధి బారిన పడినవారు భయపడకుండా పూర్తి అవగాహనతో ధైర్యంగా ఎదుర్కోవాలి. ముందస్తు జాగ్రత్తే ఉత్తమ రక్షణ" అని అన్నారు. లిఆరోగ్యమే మహా భాగ్యము కావున ప్రతి ఒక్కరూ అనారోగ్యం అనిపిస్తే అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యుని సంప్రదించి తగిన సూచనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా అందరిచేత "ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుందాం - క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకుందాంబి మరియు పంచుకుందాం" అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్ మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు, మున్నాభాయ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి కస్తూరి, రఘునాథరావు, విష్ణు ప్రసాద్, శివరామ రెడ్డి , హాస్పిటల్ ప్రతినిధులు శ్రీశైలం , జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద పిల్లలకు వస్త్రాలు పంపిణీ





**కందుకూరు, ఫిబ్రవరి 04 (నవతరం):** చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అనే నినాదంతో మానవ సేవే మాధవ సేవ అంటూ శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో బుధవారం పోకూరిసుబ్రమణ్యం,సుప్రజ (స్టైల్ జోన్ ఎమ్మిగనూరు), దంపతుల సహకారంతో కందుకూరు పట్టణంలోని అమలనాధుని పాలెం ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు డ్రెస్సులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ద్వారకారాణి మాట్లాడుతూ.. సొసైటీ వారి ఆధ్వర్యంలో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలకు వాటర్ క్యాన్లు, నోటు పుస్తకములు, బోధన సామాగ్రిని అందజేసారని అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ వారికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు,ఈ.సి.మెంబర్ మోదడుగు శ్రీనివాసరావు, హెచ్.ఎం.బి. సుభాషిని, ఉపాధ్యాయులు పి.ఎల్. నరసింహారావు,పి.శారదా దేవి, ఎస్.ప్రసన్న కుమారి, కే. కోటయ్య, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు లో అంచనాల కమిటీ సమావేశం.




**(నవతరం -మండపేట)** ఒంగోలు కలెక్టరేట్ లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం అంచనాల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా అధికారులతో కమిటీ సభ్యులు కలసి 2019-2020, 2020-2021 2021-2022 ఆర్థిక సంవత్సరాలకు సంబంధిచిన అంచనాలను సమీక్షించారు. తొలుత జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ కు స్వాగతం పలికారు. ఈ సమావేశంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వివాహిత మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య.



**(నవతరం -మండపేట)** తూర్పు గోదావరి జిల్లా మండపేట కు చెందిన వివాహిత మహిళ ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు అనుమానస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండపేట రూరల్ సి ఐ దొర రాజు కేసు విచారణ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాటిమీద ప్రాంతంలో నివసిస్తున్న వాసంశెట్టి దుర్గలక్ష్మి అలియాస్ దేవి ( 40) కు 2007 సంవత్సరంలో వివాహం జరిగింది. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె భర్త ఆటో డ్రైవర్గా పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా భర్తపై అనుమానంతో వారి మధ్య మనస్తాపాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.ఈ నేపధ్యంలో మంగళ వారం రాత్రి సుమారు 8.30 గంటలకు ఆమె అద్దె ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనపై అనుమానాస్పద మృతి కింద మండపేట టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ రాజబాబు కేసు నమోదు చేశారు. దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు టౌన్ పీఎస్ ఇన్ ఛార్జ్ సి ఐ దొర రాజు తెలిపారు.

# ర్యాలి గ్రామంలో కోడిపందాలపై పోలీసుల దాడి



**(నవతరం- ఆత్రేయపురం)** ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ర్యాలి గ్రామ శివారు మైనర్ సత్తిబాబు మకాం వద్ద కోడిపందాలు జరుగుతున్నాయనే సమాచారంతో ఎస్ఐ, సిబ్బంది తో కలిసి శుక్రవారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో కోడిపందాలు ఆడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.15,000 నగదు, నాలుగు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం పోలీసులు వెల్లడించారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆత్రేయపురం ఎస్సై రాము హెచ్చరించారు.

# కొత్తపేట నియోజకవర్గానికి ఎమ్జీఎన్ఆర్జీఈఎస్ నిధులు మంజూరు



**(నవతరం- రావులపాలెం )** ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ఎమ్జీఎన్ఆర్జీఈఎస్ కింద రూ.13.85 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మొత్తం 54 అభివృద్ధి పనులకు ఈ నిధులు కేటాయించినట్లు ఆయన బుధవారం తెలిపారు. వివరాల ప్రకారం ఆత్రేయపురం మండలానికి రూ.3.15 కోట్లు, రావులపాలెం మండలానికి రూ.3.60 కోట్లు, కొత్తపేట మండలానికి రూ.3.22 కోట్లు, ఆలమూరు మండలానికి రూ.3.88 కోట్లు మంజూరయ్యాయి. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధుల మంజూరుకు సహకరించి న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడటం నిజం.



**(నవతరం -మండపేట)** భక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారణ చేపట్టారని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ తెలిపారు. మంగళవారం విజయవాడ నుంచి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలన కాలంలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడిన విషయం సిట్ దర్యాప్తులో పూర్తిగా నిర్ధారణ అయ్యిందని స్పష్టం చేశారు. సిట్ నివేదిక ప్రకారం లడ్డూ తయారీలో వాడిన నెయ్యి పాలతో సంబంధం లేకుండా రసాయనాలతో తయారైన సింథటిక్ నెయ్యి అని, అందులో జంతు కొవ్వు నుంచి ఉత్పన్నమైన రసాయనాలు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిర్ధారించారని తెలిపారు. మోనోగ్లిజరైట్స్, లాక్టిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, బీటా కెరోటిన్, పామ్ కెర్నల్ ఆయిల్ వంటి రసాయనాలతో నెయ్యి తయారుచేసి సుమారు 20 కోట్ల లడ్డూలు రూపొందించారన్నారు. 2019--2024 మధ్య టిటిడికి నెయ్యి సరఫరా కాంట్రాక్టుల్లో తీవ్రమైన అవినీతి చోటుచేసుకుందని, డెయిరీ వ్యాపారం లేని సంస్థలకు నిబంధనలు మార్చి కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. ఈ కేసులో పలువురు నిందితులుగా గుర్తించబడ్డారని, హవాలా మార్గంలో రూ.12.55 కోట్ల అక్రమ లావాదేవీలకు ఆధారాలు లభించాయని చెప్పారు. వాస్తవాలు బయటపడుతుండటంతోనే వైసీపీ నాయకులు ఎదురుదాడులకు దిగుతున్నారని విమర్శించారు. పవిత్ర ప్రసాదాన్ని అపవిత్రం చేసిన ఈ ఘోర అపచారానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని లీలాకృష్ణ స్పష్టం చేశారు.

# వాడపల్లి వెంకన్న సన్నిధిలో సినీ నటుడు రాజ్ తరుణ్ ప్రత్యేక పూజలు

## రాజమండ్రి ఇంటెలిజెన్స్ ఎస్పీ కె.ఎన్. రావు కుటుంబ సమేతంగా దర్శనం.







**(నవతరం- ఆత్రేయపురం)** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రాజమండ్రి ఇంటెలిజెన్స్ ఎస్పి కె.ఎన్. రావు కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అదేవిధంగా ప్రముఖ తెలుగు సినీ నటుడు రాజ్ తరుణ్ కూడా బుధవారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులను ఆలయ అధికారులు సాదరంగా స్వాగతించి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన శ్రీ స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి సత్యనారాయణ చౌదరి, గట్టం మాణిక్యాలరావు, చప్పిడి సత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# వాడపాలెం--పలివెల గ్రామాల్లో టీడీపీ గ్రామస్థాయి సమావేశం



**( నవతరం- కొత్తపేట)** కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్ ఆధ్వర్యంలో వాడపాలెం, పలివెల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి సమావేశం నిర్వహించారు. వాడపాలెం టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు పప్పులు బుజ్జి, పలివెల గ్రామ పార్టీ అధ్యక్షుడు వై.వి. కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి అన్ని పార్టీలతో సమన్వయంతో పనిచేయాలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహిస్తూ స్థానిక సమస్యలపై చర్చిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో నెలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి, సమస్యలను మండల, జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై ప్రతి నెల ఒకటో తేదీన గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించి గ్రామాల్లోని సమస్యలపై చర్చించుకుంటామని, ఏవైనా సమస్యలు ఉంటే మండల, జిల్లా నాయకుల రెడ్డి శ్రీను, కంఠంశెట్టి శ్రీను, పల్లి కుమార్ రాజ్ ప్రధానకార్యదర్శి కడలి భీమ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

# జోనల్ కమిషనర్ తో అభివృద్ధి పనుల పై పి ఎ సి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ల సమీక్ష



**శేరిలింగంపల్లి నవతరం ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి సమీక్షా సమావేశం జరిపిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు , చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పిఎ సి చైర్మన్ గాంధీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అదేవిధంగా చెరువుల సుందరికరణ, చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు మరియు పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని గాంధీ తెలియచేసారు.దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సానుకూలంగా స్పందించడం జరిగినది.

